# పిచ్చివాడు

సూర్యనారాయణ భోజనం ముందు కూర్చున్నాడు...

పార్వతమ్మ భోజనం వడ్డించి, కేతిగిన్నె పుచ్చుకొని 'చిట్టితల్లికి వంట్లో బాగాలేదండి' అంది.

'అయితే నన్నేం చేయమంటావ్'-అని కస్సుమన్నాడు, సూర్యనారాయణ.

'మీతో చెప్పకపోతే, మరెవరితో చెప్పేదండి'-కళ్లనీళ్లు పెట్టుకుంటూ అంది పార్వతమ్మ.

'ఆఫీసులో ఒక గోల. ఇక్కడింకో గోల. ఈ జీవుడు బ్రతికుండగా మనఃస్థిమితం అంటూ వుండదేమో!' - అన్నాడు సూర్యనారాయణ.

'మిమ్మల్ని యేమన్నానని, అలా విసుక్కుంటారూ?!' - అంది పార్వతమ్మ నెమ్మదిగా.

సూర్యనారాయణగూడా నముదాయింపు స్వరంతోనే అన్నాడు: "నన్నేం చేయమంటావ్ చెప్పు... రాత్రింబవళ్లు ఆ ఫైళ్లు పట్టుకొని యేడుస్తున్న సంగతి నీకు తెలుసుగదా!' అని...

'అవునండి.. మరి మీరు, కొంచెం యింటి పరిస్థితులుగూడా యోచించకపోతే యెట్లా' - అంది పార్వతమ్మ.

నోట్లో పెట్టుకోబోతున్న ముద్ద సగం తిని: 'రామరామ...కడుపునిండా తిండికిగూడా నోచుకోలేదన్నమాట? నువ్వేమనుకొన్నా సరే ... నాకు తీరుబడిలేదు...నీ యిష్టమొచ్చినట్లు చేసుకో నీ పిల్లల్ని' అన్నాడు సూర్యనారాయణ.

"నా యిష్టమొచ్చేటట్లు చేసుకొనే హక్కువుంటే మీయింటికెందుకు వస్తాను? నేనూ మీలాగే... ఒక ఆడదాన్ని గడగడలాడించి వుండేదాన్ని!" అంది పార్వతమ్మ తిరిగి కళ్ళనీళ్లు తెచ్చుకుంటూ.

అన్నంముద్ద నములుతూ సూర్యనారాయణ ఒక్క నవ్వు నవ్వాడు.

'మీకు నవ్వు వస్తున్నదన్నమాట...రాత్రి తెల్లవార్లూ పిల్ల కన్నుమూయలేదు. ఒకటేగోల...' అంది పార్వతమ్మ.

'అవును..నాకూ తెలుసు. నాకు తీరుబడిలేదు...ఏం కావాలో, యేం చేయాలో నీ యిష్టమొచ్చినట్లు చేసుకో..' అన్నాడు చారు అన్నం తింటూ సూర్యనారాయణ.

'నే వూరుమ్మట తిరుగుతాను కనకనా?' అంది పార్వతమ్మ.

'పిల్లను హాస్పటలుకు తీసుకు వెళ్లాలంటావా? చెప్పు...ఈరాత్రి నే ఎనిమిది గంటలదాకా రాను-' పోనీ యే జంట్రోతునయినా పంపించుదామంటే - మన యిష్టప్రకారం నడుచుకొనేవాడు, ఒక్కడూ లేడు!

'మరి...' పార్వతమ్మ యేమో చెప్పబోయింది...

'నాకు రాత్రి ఎనిమిదిగంటల దాకా రావటానికి తీరుబడివుండదు. మరి డాక్టరు దగ్గరకు నువ్వు వొంటరిగా వెళ్లవుకదా...ఏం చేసేది' - అన్నాడు, మజ్జిగకు అన్నం కలుపుకుంటూ.

మజ్జిగపోస్తూ అంది పార్వతమ్మ: డాక్టరుదగ్గరకు తీసుకెళ్ళమని నేనేమీ గోలపెట్టటంలేదు.'

'మరి?'- ఆశ్చర్యపోతూ ప్రశ్నించాడు సూర్యనారాయణ.

'చిట్టితల్లి పోరుపెట్టి యేడుస్తూంది!'

'అవును'-

'దానికి దృష్టితగిలిందని అనుమానం!'

'అయితే'-

'దానికోసం డాక్టరుదగ్గరకు వెళ్లక్కరలేదు!'

'మరి?'

'డాక్టరు ఆ రోగాన్ని కుదర్చలేడు...వూరోరున ఏడుస్తూంది..తప్పకుండా దృష్టే.'

'ఏమిటో నీ మాయదారి దృష్టీ, నువ్వూను!'

'మీ రలాగే అనుకుంటారు.'

'సరే...పోనీ నీ యిష్టప్రకారమే కానీ'...అంటూ భోజనం ముగించి, దొడ్లోకిపోయి చేయి కడుక్కొచ్చాడు సూర్యనారాయణ...

'మీరు శ్రమ అనుకోకుండా యీ వొక్కపని మాత్రం చేసి పెట్టాలి!'

'ఏమిటది!' - బట్టలు వేసు

# ★ దృష్టితాడు ★

'పీల్లేదు!'

'పోనీ రెండురూపాయలివ్వండి.. ఆవరినయినా పంపిస్తాను!' అంది పార్వతమ్మ.

'సరే ... అయితే' రెండు రూపాయలిచ్చి వెళ్ళిపోయాడు సూర్యనారాయణ. పార్వతమ్మ దిగాలుగా నిల్చుని, ఏం చేయటమా అని ఆలోచిస్తూ వుండిపోయింది...

సూర్యనారాయణ వెళ్ళటంతోటే పక్కింటి ఆవిడ తలుపు తెరచుకు వచ్చి, పార్వతమ్మను యోగక్షేమం చేయబోయింది.

'ఏమమ్మా! పిల్ల కొంచెం ఏడ్పు మానినట్లేనా!'

'ఏం మానటమండీ...ప్రొద్దుటి బట్టీ లేదు. రాత్రంతా గోలే!'

'అది తప్పకుండా దృష్టిరోగమే నమ్మా!'

'మావారికి ఏం చేయటానికి వీల్లేకండా వుంది!'

'అంటే'-

'ఆఫీసు ఇనస్పెక్షనుట...డాక్టరు దగ్గరకు తీసుకెళ్ల డానికిగూడా తీరిక లేదంటున్నారు!'

'ఇది దృష్టి అయినప్పుడు డాక్టరెందుకమ్మా! త్రాడు తెప్పించాలి గాని...'

'అవును; నేనూ అదే అనుకుంటున్నాను...ఆ తాడు తెచ్చేవాళ్లు గూడా యెవరూ కన్పించటం లేదు...'-అంది పార్వతమ్మ.

'ఎవరో యెందుకూ...మీ మోహన్ వున్నాడుగా!'

'వాడా...వాడు వెళ్లగలడా!'- అంది పార్వతమ్మ. ఆమె అంతవరకూ కొడుకు మోహన్ని గురించి ఆలోచించనే లేదు!

'ఎందుకు వెళ్లలేడమ్మా! పోనీ.. మావాడ్ని గూడా జతచేసి పంపుతాను...సరా?'

పార్వతమ్మకీ ఆలోచననచ్చింది: 'అలానే నమ్మా!'-అందామె ఆనందంతో.

ఇంతలో మోహన్ బడినుంచి యింటికి వచ్చాడు: పార్వతమ్మ మోహన్‌తో అంది! 'ఒరేయ్ మోహన్...నువ్వు నిడదవోలు వెళ్లాలి, వెళ్లివస్తావా?'

'నేను వక్కడినేనా?'-అన్నాడు మోహన్.

'పిన్నిగారి రంగడుకూడా వస్తాడు!'

'అలానే'-అన్నాడు మోహన్.

'జాగ్రత్తగా రైలెక్కి...చెప్పిన చోటికి పోయి...త్రాడు తీసుకురావాలి!'

'ఏం త్రాడమ్మా!'

'చెల్లమ్మ రాత్రంతా యేడ్చింది కాదురా!'

'అవునమ్మా!' - అన్నాడు మోహన్.

'దానికి దృష్టి తగిలింది; నిడదవోలులో ఒక సాహెబుగారున్నారట...ఆయన దృష్టికి తాడిస్తారట; ఆ తాడుతెచ్చి చెల్లమ్మకు కట్టాలి!'

'ఆ త్రాడులో యేముంటుందమ్మా!'


FPY. 29-TEL



ఆదగ్గును అణచండి
ఆ గొంతు
పుండును
ఉపశమింప
జేసి
మాన్పండి

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన, నివారక సారములు కలవి. మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణిచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, మీ శ్వాసకోశాలను రక్షిస్తాయి. కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇవ్ఫ్లుయేంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

పెప్స్
సేవించండి.

**PEPS**



జగద్విఖ్యాతి గాంచిన
గొంతు, రొమ్ము టేబ్లెట్లు.
మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసు సోల్ ఏజంట్లు ; దాదా & కంపెనీ, పార్కుటౌన్. మద్రాసు-1.

'ఏదో వుంటుంది! అదంతా నీ కెందుకూ; వెడతావా లేదా?'

'అలానే నమ్మా!' - అన్నాడు మోహన్...

ఇంతట్లో రంగడుగూడా బడి నుంచి వచ్చాడు.

'ఏమోయ్ రంగడూ! మా వాడూ నువ్వూ కలిసి, నిడదవోలు వెళ్ళిరాగలరా!'-అంది పార్వతమ్మ.

'అన్నీ తెలిసినవాడివిధంగా 'ఓ' అన్నాడు రంగడు!

'రైళ్ళు యెక్కడ యిస్తారో యేమో నీకు తెలుసా?'-పార్వతమ్మ అమాయకంగా ప్రశ్నించింది.

'నోట్లో నాలుక వుండగా ఆ మాత్రం తెలియదండీ!'- అన్నాడు రంగడు.

'మొత్తంమీద మీ వాడు అసాధ్యు డండోయ్ పిన్నిగారూ!' అంది పార్వతమ్మ!

'జాగ్రత్తగా వెళ్లివస్తారుకదూ!' -అంది రంగడి తల్లి!

'అలానే నమ్మా!' - అన్నాడు రంగడు.

'రైల్లో వెధవపనులు చేశారంటే కాళ్ళూ చేతులూ కట్టి జైల్లో పడే స్తారు తెలుసా!'-అంది రంగడి తల్లి.

'నా కన్నీ తెలుసమ్మా!' - అన్నాడు రంగడు.

'ఫర్వాలేదు! పంపించండి!' - అందావిడ.

'ఇద్దరూ భోజనం చేయండి... డీసెల్ కారుకు వెడుదురుగాని' - అంది పార్వతమ్మ.

'అమ్మా రంగడ్ని మనయింట్లో తినమన వే!' అన్నాడు మోహన్...

'అలానే! రావోయ్!' అంది పార్వతమ్మ.

'రంగడి తల్లి చూస్తూ నవ్వి వూరుకొంది. వాళ్లు భోజనంచేసిన తర్వాత, రెండు రూపాయలు, మోహన్ చేతిలోపెట్టి జాగ్రత్తగా పోయిరండి!' - అంది పార్వతమ్మ.

'వాడీ కోచీకి వచ్చేయండి!'-అంది రంగడి తల్లి.

'ఆ...ఏ మయినా ఆ బండికి వచ్చేయండి సుమా!'-అంది పార్వతమ్మ.

'దృష్టితాడు జాగ్రత్త!' - అంది రంగడి తల్లి.

'అలాగే' అంటూ మిత్రులిద్దరూ స్టేషనుకు బయలుదేరారు...

'వాడీ కోచీకి వచ్చేయండి!' - అని తిరిగి హెచ్చరిక చేసింది... పార్వతమ్మ.

'ఓ' - అంటూ ముందుకు సాగి పోయారు స్నేహితు లిద్దరూ!...

'హుషారుగా బయలుదేరా రండి!' - అంది పార్వతమ్మ.

'కుఱ్ఱవాళ్లు కదండీ!' - అంది రంగడి తల్లి.

'జాగ్రత్తగా వస్తారంటూరా!'- అంది పార్వతమ్మ.

'రాకేం చేస్తారు!'-అందావిడ.. ఇంతట్లో రంగడి తండ్రి రావటం, మూలంగా ఆవిడ యింట్లోకి వెళ్ళి పోయింది...మోహన్ను గురించి ఆలోచిస్తూ లోపలికి వెళ్లింది పార్వతమ్మ.

* * *

సాయంకాలం నాలుగున్నర అయింది...వాడీ కోచీగూడా వచ్చే సింది. ప్రయాణీకు లప్పుడప్పుడే వెళ్ళుతున్నారు వీధుల్లోంచి..పార్వతమ్మ రంగడి తల్లి నిలిచి 'మనవాళ్ళీబండి దిగుతారంటూరా?' - అని ప్రశ్నించింది...

'రాకేం చేస్తారు?'-అంది రంగడి తల్లి ధైర్యంగా.

'పాపం వాళ్ళకు ఆ సాయిబ్ యిల్లు తెలుస్తుందో తెలియదో!'

'ఎందుకు తెలియదూ?'

'వాళ్లు యేలా వస్తారో యేమో అని నాకు 'యిందాకటినుంచీ భయంగా వుంది'-అంది పార్వతమ్మ.

'మావాడు తోడుండగా, మీవాడి కేం భయంలేదు!'-అంది రంగడి తల్లి నవ్వుతూ.

బండి వెళ్ళిపోయింది! వీధిలోంచి వెళ్లే ప్రయాణీకులుగూడా పలచ బడ్డారు-

'అనుకొన్నట్లే అయింది! రాలేదు!'-అంది పార్వతమ్మ దిగాలుగా.

'రాకేం చేస్తారండీ!' - అంది రంగడి తల్లి.

'రాలేదుగా! నాకు పెద్ద భయంగావుంది.'

'ఈబండికి రాకుంటే మైలుకు



పూర్తిగా మానిందికదూ!' - అని అడిగింది.

'ఆ...ఏం?' - అంది పార్వతమ్మ.

'ఏం లేదు' - అని ఆవిడ తెగ నవ్వింది.

'దృష్టితాడు కట్టిన తర్వాత-తప్పక మానుతుందిగా! ఈ రెండు రాత్రులనుంచీ, యేడ్వకుండా, చిట్టితల్లి హాయిగా నిద్రపోతూంది.'

'బాగుందమ్మా!'

'ఇంతకీ అసలు సంగతి చెప్పారు కాదు!'

'ఏం వుందీ...' ఆవిడ తిరిగి నవ్వింది.'

'చెప్పండి'-

'ఒక విధంగా చెప్పటం మంచిది కాదని తోస్తోంది...కాని కుఱ్ఱవాళ్లిద్దరూ...దాచలేక తెగబాధ పడుతున్నారు...'

'ఏమిటది?'-ఆదుర్దాగా ప్రశ్నించింది పార్వతమ్మ.

'అది దృష్టితాడు కాదు!'

'మరి...'-ఆశ్చర్యపోతూ అడిగింది పార్వతమ్మ.

'ఏదో...'

'సరిగా చెప్పండి!'

'వాళ్లు తయారుచేసిన తాడట!'

'అదేమిటి...మరి అమ్మాయి యేడ్పు ఏలా మానింది!' అంది పార్వతమ్మ.

'మీరు విడిగా దృష్టి తీశారుగా! అందువల్ల అయివుండవచ్చు!'

'ఆలాగా...ఇంతకీ ... త్రాడెందుకు తీసుకురాలేదూ?'

'అదంతా ఒక కథలెండి...దానికంతకీ మా రంగడు నాయకపాత్ర ధరించాట్ట.'

'అదేమిటి!'

'ఏముందీ...మీరిచ్చిన రెండు రూపాయలతో స్టేషనుకు వెళ్లారట ...అవి జేబులో వుంచుకుంటే యెవరయినా దొంగిలించుతారేమోనని, టిక్కెట్లుకొన్న తర్వాత, టిక్కెట్లు చొక్కా జేబులోనూ, డబ్బు లాగు జేబులోనూ, మీవాడు వేసుకున్నాట్ట - నిడదవోలు చేరి తీరా... వూరంతా తిరిగి, ఆ సాహెబు యింటికెళ్ళి, జేబు చూసుకొనేసరికి...ఖాళీ అట...లాగు జేబుకు చిల్లు వుందట...పాపం...ఏం చేయటానికీ తోచక తికమక పడుతూండగానే 'వాడీ పాసింజెరు వెళ్లిపోయిందట; అప్పుడు, మావాడూ, మీవాడూ కొంచెం దూరం ఆలోచించి...ఈలా చేశారట...'

'ఏంచేశా రేమిటి!'

'మావాడి దగ్గర ఒక అర్ధణా వుందట; దాంతో పసుపూ, దారం కొన్నారట.'

'బాగు బాగు!'

'దాంతోటే, చిత్తు కాగితం ముక్కలు మధ్యను కట్టి, యీ దృష్టి తాడు తయారుచేశారట!'

'ఆహా...' - అంది ఆశ్చర్యంగా పార్వతమ్మ.

అదే మీకు దృష్టితాడని, మీ మోహన్ యిచ్చాడు..అది యిచ్చినప్పటినుంచి, నిజం చెప్పలేదని వాళ్ల మనస్సు పీకుతూనేవుంది; ఈ ప్రొద్దుట ... చిట్టితల్లి సంగతి పూర్తిగా తెలుసుకు, మావాడు నాతో యిది చెప్పాడు!

'మంచి అసాధ్యులే! మొత్తం మీద చిట్టితల్లి యేడ్పుమానింది..' అంది పార్వతమ్మ.

'దేనికయినా గురి వుండాలండి!'-అందావిడ.

'మరి యేలా వచ్చారు?'

'టిక్కెట్టు లేకుండానే!'-అంది రంగడి తల్లి.

'మరి మన కీసంగతి యెందుకు చెప్పలేదూ?'-అంది పార్వతమ్మ.

'మావాడు ఆలా చెబితే మనం నమ్మమని, యీలా చేయించాట్ట'-అంది రంగడి తల్లి!

'మొత్తంమీద మంచిపని చేశారు!' అంది పార్వతమ్మ నవ్వుతూ.

ఇంతలో రంగడూ, మోహన్ బడినుంచి తిరిగి వచ్చారు. రంగడి తల్లి 'సంగతి చెప్పావ్రా'-అంది.

'ఆ...' అంటూ రంగడూ, రంగడ్ని చూచి, మోహనూ తెల్ల ముఖాలు వేశారు! 'నాకు జ్వరంగా వుంది! ఒక దృష్టితాడు తయారు చేయరా మోహన్' - అంది పార్వతమ్మ నవ్వుతూ. ★




AS